# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 2 (సిరి న్యూస్) :**సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవానికి హాజరైన ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమకారులకు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మిక, కర్షక, విద్యార్థిని, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ శుభాభివందనాలు. ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటివల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.. తెలంగాణ రైజింగ్ -2047 కీలకాంశాలు తెలంగాణ రైజింగ్ -2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ప్రభుత్వం సిద్ధం చేసింది. డెవలప్మెంట్ పాలసీ,





టూరిజం పాలసీలను ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. ఆడబిడ్డలకు అండదండలు ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు సరఫరా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాల్లను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంగాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసికి అద్దెకి ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికె అందజేయటం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్ ఎల్ సి అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పుర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఇతర విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతి



నిధులు, అధికారులు అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.



## కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- **ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్**
- **జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా వేడుకలు**



**సంగారెడ్డి, జూన్ 2 (సిరి న్యూస్) :**తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా కంది గ్రామ శివారులోని సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ఎగురవేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. కెసిఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా ఉందని చింత సాయినాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్,రవి, ఆనంద్ ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఆవిర్భావ వేడుకలు



**పటాన్ చెరు, జూన్ 2 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం, జీహెచ్ఎంసీ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని జెండా ఎగురవేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.